# దేవున్ని ఎలా సేవించాలో ఒక ప్రవక్త ఇంకొక ప్రవక్తకు చూపించాడు

**ప్రార్థన :** "పరలోకపు తండ్రీ, ఇతర పిల్లలు యేసును వెంబడించేలా చేయడానికి ఈ అధ్యయనం పిల్లలకు సహాయపడేలా చేయి."

పిల్లల ప్రస్తుతావసరాలు మరియు స్థానిక ఆచారాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.



ప్రవక్తయైన ఏలియా తన శక్తిని ఎలీషాకు అందించిన కథను **2 రాజులు 2:1-15** ఆధారంగా చెప్పండి.

- వీలైతే కథను కంఠస్థంగా చెప్పడానికి ఒక పెద్ద అబ్బాయిని లేదా అమ్మాయిని సిద్ధపర్చండి.
- ఏలియా తన శక్తిని, పరిచర్యను యువ ప్రవక్తకు ఎలా అందించాడో ఈ కథ వివరిస్తుందని ముందుగా చెప్పండి.
- అదే విధంగా పిల్లలు తాము దేవున్ని గూర్చి నేర్చుకున్న దాన్ని ఇతర పిల్లలకు అందించాలని చెప్పండి.

ఈ ప్రశ్నలడగండి, పిల్లలు సరియైన జవాబు చెప్పలేనప్పుడు మాత్రమే మీరు జవాబు చెప్పండి.

- తన బోధకునికి జరిగిన దాని విషయం ఎలీషా ఎంత పట్టించుకున్నాడు? *(జవాబు: తన బోధకుడు ఒంటరిగా వెళ్ళడానికి ఎలీషా ఒప్పుకోలేదు)*
- తన యజమాని మరియు బోధకుడు తనను విడిచి వెళ్ళబోతున్నాడని ఎలీషాకు తెలుసా? *(3వ వచనం చూడండి)*
- ప్రవక్తయైన ఏలీయా తన శిష్యున్ని అడిగిన చిట్టచివరి ప్రశ్న ఏది? *(9వ వచనం చూడండి)*
- ఎలీషా ఏలీయా నుండి ఏం పొందాలనుకున్నాడు? *(9వ వచనం చూడండి)*
- ఏలియా పరలోకంలోకి ఏలా వెళ్ళాడు? *(11వ వచనం చూడండి)*
- తన బోధకుడు తన్ను విడిచి పోయినప్పుడు ఎలీషా ఏమనుకున్నాడు? *(12వ వచనం చూడండి)*
- ఎలీషా ఎంతో విచారంగా ఉన్నాడు. ఇశ్రాయేలు ప్రజలు తమ బట్టలు చింపుకోవడం ద్వారా తమ విచారాన్ని వ్యక్తం చేసేవారు.



అగ్నిలో మండుతున్న ఒక రథం పటాన్ని గీయండి. పిల్లలు ఆ పటాన్ని చూస్తూ తాము కూడా గీయాలి. వీలైతే రంగులు వేయాలి. పెద్ద పిల్లలు ఈ పనిలో చిన్న పిల్లలకు సహాయం చేయాలి.

ఏలియా మరియు ఎలీషాల కథను పెద్దల కొరకు నాటికగా ప్రదర్శించండి. ఆరాధనను నడిపించే నాయకున్ని సంప్రదించి ఆరాధన సమయంలో పిల్లలు పెద్దల ముందు ఈ నాటికను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి. ఏలియా కొరకు ఒక నిలువుటంగీని తయారు చేయండి లేదా ఒక పొడవైన బట్టను భుజాల మీద నుండి కప్పాలి. ఈ నాటిక "రిహార్సల్" చేస్తూ పిల్లలు నేర్చుకోవాలి.

- పెద్ద పిల్లలు ఏలియా మరియు ఎలీషా పాత్రలు ధరించాలి.
- చిన్న పిల్లలు ఏలియా శిష్యుల పాత్రలు ధరించాలి.

**కథకుడు :** 2 రాజులు 2:1–7 నుండి కథలోని మొదటి భాగం చెప్పాలి. తర్వాత "ఏలియా తన శిష్యుడైన ఎలీషాతో ఏమంటున్నాడో వినండి" అనాలి.

**ఏలియా :** ఎలీషాతో నడుస్తూ "ఎలీషా నేను వెళ్ళాల్సిన సమయం వచ్చింది నీవిక్కడ ఆగిపో"

**ఎలీషా :** "లేదు నేను నీతో చివరి దాకా ఉంటాను"

**ఏలియా యొక్క శిష్యులు :** ఒక ప్రక్కకు నిలబడతారు వారిలో ఒకరు "ఎలీషా మనం ప్రవక్తలం. నీ బోధకుడు ఈరోజు పరలోకానికి వెళ్తాడని తెలుసు. అతని తర్వాత సేవను ఎవరు కొనసాగిస్తారు?"

**కథకుడు :** 8–14 వచనాల నుండి కథలోని రెండవభాగం చెప్పాలి తర్వాత ఏలియా ఎలీషాతో ఏమంటున్నాడో వినండి అనాలి.

**ఏలియా :** తన భుజంపైనున్న దుప్పటిని నేలమీద కొట్టి "దేవుడు నదిని రెండు పాయలుగా చేశాడు. ఇప్పుడు దాటి వెళ్దాం" అంటూ ఎలీషాతో నడుస్తూ "నేను వెళ్ళక ముందు నీ కొరకు ఏం చేయాలనుకొంటున్నావు?"

**ఎలీషా :** నీవు వెళ్ళిన తర్వాత నీవు చేసిన మంచి పనిని కొనసాగించడానికి నేను దేవుని శక్తిని పొందాలనుకొంటున్నాను.

**ఏలియా :** ఒక వేళ నేను పరలోకములోకి వెళ్ళడం నీవు చూడగలిగితే ఈ పనిని కొనసాగించడానికి దేవుడు నీకు సహాయం చేస్తాడన్నమాట. (దుప్పటిని నేలమీద పడేసి, ఒక కుర్చీమీద నిలబడి పరలోకంవైపు చేతులెత్తాలి)

**ఎలీషా :** "నా తండ్రీ, నీవు అగ్నిరథంలో పైకి వెళ్ళడం నేను చూస్తున్నాను" అంటూ కొన్ని క్షణాలు పైకి చూసి, నేలమీద ఉన్న ఏలియా దుప్పటిని తీసుకొని ప్రవక్తల సమూహం ఉన్నవైపుకు వెళ్ళాలి. దుప్పటితో నేలను కొట్టాలి.

**ఏలియా శిష్యులు :** (అందరూ గట్టిగా) చూడు! అతడు నదిని రెండు పాయలుగా చేశాడు అనాలి. వారిలో ఒకరు "దేవుడు ఇతనికి కూడా ఏలియాకిచ్చినటు వంటి శక్తినే ఇచ్చాడు" అనాలి.

**కథకుడు :** సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు చెప్పాలి.


ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్టయితే, పాఠం మొదటి భాగంలో ఏలియా ఏలీషాల కథను గూర్చి ఇవ్వబడిన ప్రశ్నలను కూడా పెద్దలగడగవచ్చు.

పిల్లలకు ఈ విషయం వివరించండి : చాలా ఏళ్ళ క్రితం, యేసుప్రభువు మానవునిగా ఈ లోకానికి రాకముందు, దేవుని వాక్యానికి లోబడమని అందరికి బోధిస్తూ ఏలియా శిష్యులను తయారుచేశాడు. తనకు లోబడే వారందరిని శిష్యులనుగా చేయమని ఇప్పుడు యేసు మనకు చెప్తున్నాడు. తర్వాత క్రింది ప్రశ్నలడగండి.

- ఇతర పిల్లలు దేవునికి లోబడేలా మనం వారికి ఏ విధంగా సహాయ పడగలం.
- యేసును గూర్చి ఆయనను సేవించడం గూర్చి నేర్చుకోగలిగిన సోదరుడుగానీ లేదా సోదరిగాని లేదా ఒక స్నేహితుడు / స్నేహితురాలుగానీ నీకున్నారా?

శక్తివస్త్రాన్ని ఇతరులకు అందించడం

- ఒక నిలువుటంగీ పటం గీయండి.
- ఒక చిన్న బిడ్డను ఏలియాగానూ, మరొక బిడ్డను ఎలీషాగాను నటించమనండి.
- ఏలియా పాత్రధారికి అంగీ పటాన్ని ఇచ్చి, అది దేవునిశక్తికి గుర్తుగా ఉందని చెప్పండి. తర్వాత ఇతరులకు యేసును గూర్చి చెప్పడానికి మరియు ఆయనను సేవించడానికి ఇప్పుడు నీకు శక్తి ఉంది అని చెప్పాలి.



**వివరించండి :** మనకు లభించిన దేవుని శక్తితో మనం స్వార్థపరులం కావద్దు. మనం శిష్యులను తయారుచేయాలి. అంటే దేవుని శక్తినీ మరియు వాక్యాన్ని ఇతరులకు అందించాలి. అని చెప్పిన తర్వాత ఏలియా పాత్ర ధరిస్తున్న బిడ్డను దుప్పటిని ఎలీషాకు అందించమని చెప్పాలి.

- పిల్లలు ఒక నిలువుటంగీ పటం గీసి, ఆరాధన సమయంలో పెద్దలకు చూపించాలి.
- ఏలీయా తన వస్త్రాన్ని తన శిష్యుడైన ఎలీషాకు ఇచ్చాడనీ, మనం ఇతరులకు దేవుని శక్తినీ మరియు మంచితనాన్ని ఎలా అందజేయాలో అది వివరిస్తుందనీ పెద్దలకు వివరించడానికి పిల్లలను సిద్ధపర్చండి.

**కంఠత వాక్యం :** యోహాను 20:21

**కవిత :** కీర్తన 39:4, 5 మరియు 7 వచనాలను ముగ్గురు పిల్లలు ఒక్కొక్కరు ఒక వచనం చొప్పున కంఠతా చెప్పాలి. పిల్లలతో కలిసి **ప్రార్థించండి.**

"ప్రభువా నీవు ఇచ్చిన ఆజ్ఞలన్నింటికీ లోబడే శిష్యులను తయారు చేయమని నీవు మాకు చెప్పావు. నీకు విధేయులం కావడంలో సహాయపడడానికి నీ వాక్యాన్ని మరియు ఆత్మను మాకు దయచేయి. ఇతరులు కూడా మంచి శిష్యులుగా ఉండగలిగేలా వారికి యేసును గూర్చి చెప్పడానికి మాకు సహాయం చేయి".

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net